క్లుప్తంగా

చందలూరు విద్యార్థినికి ప్రథమ బహుమతి


సృజన

జే పంగులూరు: జాతీయ బాలికా దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో చందలూరు పాఠశాల విద్యార్థిని గొట్టిపాటి సృజన ప్రథమ బహుమతి సాధించింది. సేవ్ ద గరల్స్ సేవ్‌ద చైల్డ్ అనే అంశంపై వ్యాసరచన పోటీలు బాపట్లలోని ఏబీఎం హైస్కూల్లో సోమవారం నిర్వహించారు. ఈ పోటీల్లో సృజన ప్రథమ బహుమతి పొందడంతో రూ.10 వేల నగదు బహుమతిని ఈ నెల 24న బాలికా దినోత్సవ సందర్భంగా చీరాలలోని కేజీబీవీలో జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా నగదు బహుమతిని అందుకోనున్నట్లు హెచ్‌ఎం గుమ్మా శ్రీనివాసరావు తెలియజేశారు. విద్యార్థిని సర్పంచ్ పెంట్యాల కృష్ణారావు, పాఠశాల విద్యాకమిటీ చైర్మన్ కీర్తిశ్రీ, హెచ్‌ఎం, ఉపాధ్యాయులు అభినందించారు.

చదువుతోపాటు ఆటలూ అవసరమే


స్పోర్ట్స్‌మీట్‌ను ప్రారంభిస్తున్న ఎస్సై శివకుమార్

మేదరమెట్ల: విద్యార్థులు చదువుతో పాటుగా ఆటపాటల్లో రాణించి ఉన్నత స్థాయికి ఎదగాలని మేదరమెట్ల ఎస్సై శివకుమార్ అన్నారు. కొరిశపాడు మండలంలోని మేదరమెట్ల గ్రామంలో గల రాందాస్ గీతంస్కూల్ స్పోర్ట్స్‌మీట్ కార్యక్రమాన్ని సోమవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ఆటల్లో గెలుపోటములాగా జీవితంలోనూ గెలుపోటమి ఉంటుందన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రాధకష్ణకుమారి, డైరక్టర్ షేక్ అన్వర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

28 నుంచి టెన్నిస్ టోర్నమెంట్

చీరాల: మండలంలోని సాల్మన్‌సెంటర్ గ్రామ పంచాయతీలో ఈనెల 28, 29 తేదీల్లో డాక్టర్ ఆల్‌ఫ్రెడ్ విక్టర్ సాల్మన్ టెన్నిస్ స్టేడియంలో టోర్నమెంట్ నిర్వహిస్తున్నామని నిర్వాహకులు డాక్టర్ రిచర్డ్సన్ సాల్మన్, డాక్టర్ డేవిడ్‌సన్ సాల్మన్, డాక్టర్ రత్నకుమార్ సాల్మన్‌లు సోమవారం ప్రకటనలో తెలిపారు. ఈ టెన్నిస్ టోర్నమెంట్‌కు చీరాల, నర్సరావుపేట, చిలకలూరిపేట, కనిగిరి, ఒంగోలు, మార్కాపురం, గుంటూరు, తెనాలి తదితర ప్రాంతాల నుంచి క్రీడాకారులు హాజరవుతున్నారని తెలిపారు. 50 ప్లస్, 60 ప్లస్ డబుల్స్ విభాగంలో పోటీలు జరుగుతాయని, అధిక సంఖ్యలో క్రీడాకారులు హాజరుకావాలని తెలిపారు. పోటీల అనంతరం విజేతలకు బహుమతులు అందిస్తున్నామని నిర్వాహకులు తెలిపారు.

రెండు వాహనాల ఢీ, ఒకరికి గాయాలు

మేదరమెట్ల: రోడ్డు క్రాస్ చేస్తున్న మోపెడ్‌ను మరో మోటార్ బైకు ఢీకొట్టడంతో వృద్ధుడికి గాయాలయ్యాయి. ఈఘటన వెంకటాపురం క్రాస్‌రోడ్డు వద్ద సోమవారం జరిగింది. పోలీసుల సమాచారం మేరకు జే.పంగులూరు మండలం నూజెళ్లపల్లి గ్రామానికి చెందిన ఎస్.శ్రీనివాసరావు మోపెడ్‌పై వస్తూ కొరిశపాడు మండల పరిధిలోని వెంకటాపురం క్రాస్‌రోడ్డు వద్ద రోడ్డు దాటుతున్నాడు. అదే సమయంలో మేదరమెట్ల వైపు నుంచి చిలకలూరి పేట వైపుకు వెళ్తున్న మోటార్ బైకు మోపెడ్‌ను బలంగా ఢీకొట్టింది. దీంతో మోపెడ్‌పై ఉన్న శ్రీనివాసరావు రోడ్డుపై పడిపోవడంతో తలకు, మొఖానికి రక్తగాయాలయ్యాయి. గాయపడిన వ్యక్తిని ఎస్ఎహెచ్ అంబులెన్స్‌లో అద్దంకి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

సాగునీరు అందించాలని అర్జీ


మాట్లాడుతున్న రైతు నాయకులు

చినగంజాం: మండలంలోని పెదగంజాం గ్రామ పంచాయతీ పరిధిలోని కొమ్మమూరు కాలువ చివరి ఆయకట్టు రైతులు సోమవారం సాగు నీటి కోసం జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్‌ను కలిసి అర్జీ అందజేశారు. పెదగంజాం గ్రామ పంచాయతీ పరిధిలో సుమారు 2 వేల ఎకరాల వరి సాగుచేస్తున్నామని, పైరు పొట్ట దశలో ఉందని, సుమారు నెల రోజుల నుంచి నీటి సరఫరా లేక ఇబ్బందులు పడుతున్నట్లు వారు కలెక్టర్ దృష్టికి సమస్యను తీసుకెళ్లారు. కార్యక్రమంలో పెదగంజాం రైతులు ఎంపీ నాగేశ్వరరెడ్డి, వడ్లమూడి వెంకటరావు, పాకల శ్రీను, కాలే వెంకటరావు, వడ్లమూడి కృష్ణారావు రైతులు ఉన్నారు. అనంతరం చివరి ఆయకట్టు భూముల సాగు నీటి సమస్యను పర్చూరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఆమంచి కృష్ణమోహన్ దృష్టికి తీసుకువెళ్లి ఆయనకు వివరించారు.

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం


వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఆమంచి, నాయకులు


ద్విచక్రవాహన ర్యాలీలో ఆమంచి కృష్ణమోహన్

● నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఆమంచి కృష్ణమోహన్

మార్టూరు: నియోజకవర్గ ప్రజలకు వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులకు ఎల్లవేళలా అండగా ఉంటానని ఇన్‌చార్జ్ ఆమంచి కృష్ణమోహన్ అన్నారు. మండల కేంద్రం మార్టూరులో మొదటిసారిగా పర్యటించిన ఆయన నేరుగా ప్రజలతో మమేకమయ్యారు. ఈసందర్భంగా ఆమంచికి నాయకులు, అభిమానులతో ఘన స్వాగతం పలికారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక సమస్యలను ఆకళింపు చేసుకోవడం ద్వారా అధికారుల సహకారంతో సమస్యల పరిష్కారాలు కనుగొంటానన్నారు. మొదటిసారిగా మార్టూరులో అడుగుపెట్టిన ఆమంచికి మండల నాయకులతో పాటు అన్ని గ్రామాల నాయకులు, ప్రజాప్రతినిధులు స్వాగతం పలికారు. స్థానిక తూర్పు బజార్‌లోని వినాయక ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం జాతీయ రహదారిపై స్టేట్ బ్యాంక్ సెంటర్‌లో క్రేన్ సహాయంతో భారీ గజమాలతో సత్కరించారు. అనంతరం స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద దివంగత వైఎస్సార్ విగ్రహానికి జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ చుండి సుజ్ఞానమ్మ, ఎంపీపీ శాంతిబాయి, సర్పంచ్ సునీతాబాయి, ఉప సర్పంచ్ కాకోలు రామారావు, మాజీ డైరీ చైర్మన్ ఉప్పలపాటి చెంగలయ్య, మండల కన్వీనర్ పఠాన్ కాలేషావలి వెంట రాగా పూలమాలలతో ఘనంగా నివాళులర్పించారు. అక్కడ నుంచి బైక్ ర్యాలీగా వెళ్లి కూరగాయల మార్కెట్‌లో పర్యటించి సమస్యలను అడిగి తెలుసుకొని పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం స్థానిక సుగాలి తండాకు ప్రదర్శనగా వెళ్లగా కాలనీ వాసులు ఘన స్వాగతం పలికారు. విజయనగర్ కాలనీలో పర్యటించి చర్చిలో ప్రార్థనలు నిర్వహించి గొట్టిపాటి హనుమంతరావు కాలనీ, ఆది జాంబవ కాలనీలో పర్యటించారు. స్థానిక అమ్మ అనాథ ఆశ్రమంలో విశ్రాంత ఉపాధ్యాయుడు దేవరగొట్టు ఆంజనేయులు ఆధ్వర్యంలో వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. అనంతరం క్వారీ కుంటలు, కిషోర్ కాలనీలో పర్యటించి డ్రైనేజీ సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అంబేడ్కర్ కాలనీలోని తెలుగు బాప్టిస్టు చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ జాష్టి వెంకట నారాయణబాబు, మాజీ జెడ్పీటీసీలు తాటి వెంకటరావు, బండి రామయ్య, వినుకొండ సుధాకర్, పార్టీ నాయకులు బాబు నాయక్, రాజానాయక్, గర్నెపూడి రవిచంద్, కాకోలు వెంకటేశ్వర్లు, సులేమాన్, గన్నవరపు బుడే, అట్లూరి సుకుందరావు, జ్ఞాన సుందరరావు, గద్దం మస్తాన్‌వలి, అజీం, దండా హరిబాబు, వీరాంజనేయులు, నాగిరెడ్డి తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.


విద్యార్థులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బలరామకృష్ణమూర్తి

అర్హులందరికీ పథకాలు అందించాలి

చీరాల అర్బన్: అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను చేరువ చేసేలా సచివాలయ సిబ్బంది పనిచేయాలని ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి అన్నారు. సోమవారం ఆయన పట్టణంలోని గొల్లపాలెం-1,2 సచివాలయాలను ఆయన పరిశీలించారు. సచివాలయంలోని రికార్డులు, సిబ్బందితో మాట్లాడారు. ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలన్నారు. ఆయన వెంట 19వ వార్డు కౌన్సిలర్ మించాల సాంబశివరావు, సచివాలయ సిబ్బంది ఉన్నారు. అలానే పట్టణంలోని 7వ వార్డు సచివాలయాన్ని, నాడు-నేడు కింద జరిగిన పాఠశాలలను ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఐసయ్య, పార్టీ నాయకులు పేర్లి నాని, యాతం మేరిబాబు, యాతం సునీల్, యాతం క్రాంతి, తాడివలస దేవరాజు తదితరులు ఉన్నారు.

వివాహాలు నమోదు చేసుకోవాలి


మాట్లాడుతున్న ఎంపీడీవో కృష్ణ

బల్లికురవ: ప్రభుత్వం గ్రామాల వారీగా వివాహాలు చేసుకునే వధూవరులకు సచివాలయాల ద్వారా వివాహ ధ్రువీకరణ పత్రం కోసం తక్షణమే నమోదు చేసుకోవాలని ఎంపీడీవో సీహెచ్‌కృష్ణ కోరారు. సోమవారం మండలంలోని 20 సచివాలయాలలోని సెక్రటరీలు, వెల్ఫేర్ అసిస్టెంట్‌లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్‌లు ఏఎన్‌ఎంలతో ప్రభుత్వ పథకాల అమలుపై సమీక్ష సమావేశం నిర్వహించారు. సమీక్షలో ఈవోఆర్డీ జీ. సీతామహాలక్ష్మీ, వెలుగు ఏపీయం బాచిన సురేంద్రబాబు, మండల స్థాయి అధికారులు పాల్గొని మాట్లాడారు.

వైఎస్సార్ సీపీ కార్యాలయానికి శంకుస్థాపన


పార్టీ కార్యాలయానికి శంకుస్థాపన చేస్తున్న ఆమంచి, నాయకులు

పర్చూరు: పర్చూరులోని నెహ్రూనగర్‌లోని వైఎస్సార్ విగ్రహ ఆవరణలో వైఎస్సార్ సీపీ నూతన కార్యాలయ నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమానికి సంబంధించి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాజీ ఎమ్మెల్యే ఆమంచి కృష్ణమోహన్ సోమవారం ఉదయం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకు ముందు వైఎస్సార్ విగ్రహానికి ఆమంచి పూలమాలతో నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీపీ మేకా ఆనందకుమారి, సర్పంచ్ మల్లా అంజమ్మ శ్రీనివాసరావు, మండల కన్వీనర్ కఠారి అప్పారావు, ఇంకొల్లు మండల కన్వీనరు బండారు ప్రభాకరరావు, కారంచేడు మండల కన్వీనరు దండా చౌదరి, మాజీ పర్చూరు ఏఎంసీ చైర్మన్ జువ్వా శివరాంప్రసాద్, వైఎస్సార్ సీపీ నాయకులు తోకల కృష్ణమోహన్, ఉప్పలపాటి అనీల్, అడపా సుధాకర రెడ్డి, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు గోరంట్ల శివకుమారి, మండల అధ్యక్షురాలు తులసీ నాగమణి, మాజీ ఎంపీటీసీ అఫ్సానాభాను, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైభవంగా అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవం


వేటపాలెం: అలంకరణలో కన్యకా పరమేశ్వరి


పూనూరులో గ్రామోత్సవం నిర్వహిస్తున్న ఆర్యవైశ్యులు

వేటపాలెం: స్థానిక వాసవీ కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవం పూజలు భక్తిశ్రద్ధలతో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. అమ్మవారికి పంచామృత అభిషేకాలు నిర్వహించి హోమం నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించు కొని పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు ప్రత్తి ముత్తుకుమరన్ పాల్గొన్నారు.

యద్దనపూడి: మండలంలోని పూనూరు గ్రామంలో వేంచేసి ఉన్న వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవాన్ని ఆర్యవైశ్యులు ఘనంగా నిర్వహించారు. ఉదయం సుప్రభాతం, గణపతిపూజ, తైలాభ్యాంగనం, క్షీరాభిషేకం, కుంకుమార్చన, పంచామృతాలతో అభిషేకించారు. అనంతరం అమ్మవారిని సర్వాంగసుందరంగా అలంకరించి గ్రామోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో నిర్వాహకులు పోలిశెట్టి బ్రహ్మానందం, సుబ్రమణ్యం, శ్రీనివాసరావు, గుర్రం హనుమంతురావు, వాసు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

చినగంజాం: ఇంకొల్లు వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరీ అమ్మ వారి కళ్యాణ మండపంలో సోమవారం ఆర్యవైశ్య మహిళలచే విశేష కుంకుమ పూజలు నిర్వహించారు. పేద మహిళలకు నెలనెల పింఛను పథకంలో బాగంగా రూ 200 నగదును ఐదుగురికి పంపిణీ చేశారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు చిన్ని పూర్ణారావు, బదరీ నారాయణ, అయ్యప్ప స్వామి,కేశవరావు, శ్రీకాంత్, మాజేటి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

భద్రతా నియమాలు పాటిస్తే రక్షణ


పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్ అమృతపాణి

చీరాల అర్బన్: రోడ్డు భద్రతా నియమాలను ప్రతి ఒక్కరూ పాటించినప్పుడే రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చని ఆర్టీవో చంద్రశేఖరరెడ్డి అన్నారు. 34వ జాతీయ రహదారి భద్రతా వారోత్సవాలలో భాగంగా సోమవారం స్థానిక ఎంవీఐ కార్యాలయం వద్ద డ్రైవర్లకు అవగాహన కార్యక్రమం, కంటి వైద్య శిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ 34వ జాతీయ రహదారి భద్రతా వారోత్సవాలను ఈనెల 18 నుంచి 24వ తేదీ వరకు నిర్వహిస్తున్నామన్నారు. వారోత్సవాల్లో భాగంగా ప్రతిరోజు ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. వాహనం నడిపే సమయంలో డ్రైవర్లు నియమ నిబంధనలు పాటించాలన్నారు. డ్రైవింగ్ చేసే సమయంలో మద్యం సేవించవద్దన్నారు. శిబిరంలో కంటి వైద్యులు వరికూటి అమృతపాణి డ్రైవర్లుకు కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో ఇన్‌స్పెక్టర్ రంగారావు, ఎంవీఐ రామకృష్ణారెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలి

● హౌసింగ్ జేఎండీ శివప్రసాద్


మాట్లాడుతున్న హౌసింగ్ జేఎండీ శివప్రసాద్

అద్దంకి రూరల్: జగనన్న కాలనీలోని లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణాలు త్వరగా పూర్తి చేసేవిధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని ఏపీఎస్‌హెచ్‌సీఎల్ జేఎండీ శివప్రసాద్ అన్నారు. సోమవారం అద్దంకికిలో వేలమూరిపాడు జగనన్న కాలనీ లేఅవుట్‌లో లబ్ధిదారులకు అవగాహన కల్పించారు. కార్యక్రమానికి అద్దంకి మున్సిపల్ కమిషనర్ రవికుమార్ అధ్యక్షత వహించారు. ఈసందర్భంగా జేఎండీ శివప్రసాద్ మాట్లాడుతూ అద్దంకిలోని 2186 మంది లబ్ధిదారులు ఉండగా 1184 మంది మాత్రమే ఇళ్లనిర్మాణాలు చేపట్టారన్నారు. ఇప్పటికి ఇళ్లు ప్రారంభించని లబ్ధిదారుల వివరాలను అడిగితెలుసుకున్నారు. ఈ విషయంపై ప్రత్యేకదృష్టి పెట్టాలని కమిషనర్‌కు సూచించారు. వచ్చే రెండు నెలలో ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయించాలని ఆధికారులను ఆదేశించారు. ప్రభుత్వం లబ్ధిదారులకు ఇళ్లు నిర్మాణాలు చేపట్టేందుకు కాలనీలో మౌలిక వసతులు కల్పించటంతోపాటు ఆర్థిక సాయాన్ని అందిస్తున్న ఇళ్ల నిర్మాణాలు చేపట్టకపోవటంతో సచివాలయ ఉద్యోగులు, మెప్మా, కమిషనర్‌పై అసహనం వ్యక్తం చేశారు. అనంతరం కాలనీలో నిర్మాణంలో ఉన్న ఇళ్లను పరిశీలించి లబ్ధిదారులతో మాట్లాడారు. కార్యక్రమంలో హౌసింగ్ అధికారి కిరణ్, నగర పంచాయతీ అధికారులు, వలంటీర్లు పాల్గొన్నారు.

హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తే జరిమానా

బల్లికురవ: వాహనదారులు ప్రభుత్వానికి చెల్లించాల్సిన ధ్రువీకరణ పత్రాలు వెంట ఉంచుకోవాలని బల్లికురవ ఎస్సై వీ.వేమన సోమవారం సాయంత్రం ప్రకటనలో కోరారు. చెన్నుపల్లి, అనంతవరం, ఆర్‌అండ్‌బీ రోడ్డులోని వేమవరం జంక్షన్‌లో పలు వాహనాలను తనిఖీ చేశారు. హెల్మెట్ లేకుండ ధ్రువీకరణ పత్రాలు లేకుండా ప్రయాణిస్తున్న 17 మందికి రూ. 3700 జరిమానా విధించారు.

సుభాష్ చంద్రబోస్ చిరస్మరణీయుడు


మాట్లాడుతున్న కరణం వెంకటేష్


అద్దంకిలో మాట్లాడుతున్న రోటరీ క్లబ్ అధ్యక్షుడు

చీరాల: సుభాష్ చంద్రబోస్ దేశానికి చేసిన సేవలు ఎప్పటికీ గుర్తుండిపోతాయని చీరాల నియోజకవర్గ ఇన్‌చార్జి కరణం వెంకటేష్ పేర్కొన్నారు. ఈపురుపాలెం పంచాయతీ పరిధిలో నేతాజీ యువజన స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వరంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు సోమవారం నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న కరణం వెంకటేష్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య పోరాటంలో సుభాష్ చంద్రబోస్ ఎన్నో త్యాగాలు చేశారన్నారు. అటువంటి గొప్ప నాయకులను స్మరించుకోవడంతో పాటు వారి అడుగుజాడల్లో మనందరం నడవాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, బిట్రా శ్రీను, నాదెండ్ల కోటేశ్వరరావు, షఫ్తక్ మస్తాన్, ఏపీఎం శ్రీనివాసులు పాల్గొన్నారు.


చినగంజాంలో నేతాజీకి నివాళులర్పిస్తున్న స్థానికులు

ఘనంగా నేతాజీ జయంతి వేడుకలు

అద్దంకి: రోటరీ క్లబ్ ఆఫ్‌శింగరకొండ ఆధ్వర్యంలో సోమవారం పట్టణంలో ఘనంగా నిర్వహించారు. దీనిలో భాగంగా రోటరీ సభ్యులు, అధ్యక్షుడు సందిరెడ్డి శ్రీనివాసరావు కొత్తపేటలోని నేతాజీ విగ్రహానికి పూలమాల వేశారు. ఈ సందర్భంగా రిటైర్డ్ ఆర్డేడీ యా దేవపాలన మాట్లాడుతూ భరత మాత దాస్య శృంఖలాలను తెంచడానికి తెల్లవారిపై సైనిక తిరుగుబాటు చేసిన వీరజవాన్ నేతాజీ సుబాష్ చంద్రబోస్ అన్నారు. కార్యక్రమంలో రోటరీ కార్యదర్శి చిన్ని మురళీకృష్ణ, జ్యోతి చంద్రమౌళి, మలాది శ్రీనివాసరావు, బాబూరావు, చప్పిడి వీరయ్య, నర్రా శ్రీలక్ష్మి, చుండూరి మురళీ సుధాకర్‌రావు పాల్గొన్నారు.

చినగంజాం: మండల కేంద్రం చినగంజాంలోని వాల్మీకి వృద్ధాశ్రమంలో సోమవారం భారత్‌నిర్మాణ్ వలంటీర్ గోవిందస్వామి ఆధ్వర్యంలో నేతాజీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో టీ ముసలయ్య, సీహెచ్ కళ్యాణ్‌కుమార్, మదర్‌సా తదితరులు పాల్గొని నేతాజీకి నివాళులర్పించారు.

మార్టూరు: బొబ్బేపల్లి ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం నాగేశ్వరరావు చంద్రబోస్ గొప్పదనం గురించి విద్యార్థులకు వివరించారు.

షార్ట్ సర్క్యూట్‌తో పూరిల్లు దగ్ధం

బల్లికురవ: విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో ఓ పూరిల్లు అగ్నికి ఆహుతైంది. సుమారు రూ.60 వేల మేరకు ఆస్తినష్టం జరిగిన ఘటన ఆదివారం రాత్రి మండలంలోని గుంటుపల్లి గ్రామంలోని బలరాం కాలనీలో చోటుచేసుకుంది. కాలనీ వాసులు తెలిపిన సమాచారం ప్రకారం కాలనీలో మసానమ్మ పూరింటిలో ఉంటుంది. భర్త కరిముల్లా ఇటీవలే చనిపోయాడు. షార్ట్ సర్క్యూట్‌తో మంటలు చెలరేగటంతో మస్తానమ్మ కట్టుబట్టలతో బయటకు వచ్చింది. గృహోపకరణలు, ధాన్యం, పూర్తిగా అగ్నికి ఆహుతయ్యాయి. పరిసర గృహాలకు మంటలు వ్యాప్తి చెందకుండా కాలనీవాసులు అదుపులోకి తెచ్చారు. ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని మస్తానమ్మ సోమవారం సచివాలయానికి వచ్చి వేడుకుంది.

98 మెమో రద్దు చేయాలని వినతి

చీరాల రూరల్: 1998 మెమో వలన చర్చికి వెళ్లే ఎస్సీలకు తీరని అన్యాయం జరుగుతుందని తక్షణమే ప్రభుత్వం స్పందించి మెమోను రద్దు చేయాలని చీరాల నియోజకవర్గ అభివృద్ధి సాధన సమితి సభ్యులు పేర్కొన్నారు. సోమవారం బాపట్ల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన స్పందన కార్యక్రమంలో వారు కలెక్టర్ విజయ కృష్ణన్‌కు వినతి అందించారు. ఈ సందర్భంగా నాయకులు శీలం రవి కుమార్, లింగం జయరాజు, ఊటుకూరి వెంకటేశ్వర్లు, బక్కా జయరాం రెడ్డి, రిటైర్డు ఎంఈవో గాదె హరిహర రావు, పందిటి రామస్వామిలు మాట్లాడారు. తక్షణమే రద్దు చేయాలని వారు కోరారు.

వైద్య శిబిరానికి విశేష స్పందన


వైద్య శిబిరం ప్రారంభిస్తున్న నిర్వాహకులు

కారంచేడు: గ్రామీణ ప్రాంతాల్లో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం ఎంతో అభినందనీయమని మండల కోఆప్షన్ మెంబర్ ముల్లా నూర్‌అహ్మద్ అన్నారు. సోమవారం ఆయన మండలంలోని దగ్గుబాడు నాగవరపమ్మతల్లి గుడి సమీపంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరం ప్రారంభించారు. ఒంగోలు కిమ్స్ హాస్పిటల్ సహకారంతో గ్రామ వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శిబిరంలో గుండె, ఎముకలు, కీళ్లు, నరాలు, కంటికి, దంతాలు, గర్భాశయ, మహిళలకు సంబంధించిన వ్యాధులు, సాధారణ, చర్మవైద్య పరీక్షలు నిర్వహించారు. ఆరోగ్యశ్రీ, ఈహెచ్‌ఎస్, ఈఎస్ఐల ద్వారా కూడా ఉచితంగా నిర్వహిస్తామని హాస్పిటల్ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ షేక్ రఫీ, నిర్వాహకులు తెలిపారు. డాక్టర్ రామాంజనేయులు, సునీల్, స్వాతి, రాణి, సిబ్బందిల సహకారంతో సుమారు 425 మందికి పరీక్షలు చేసి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు షేక్ మౌలాలీ, షేక్ నాయబ్‌రసూల్, ముల్లా అలీ, షేక్ అబ్దుల్‌ఖాదర్, సుభానీ, గోపతోటి బాబూరావు, గేరా సురేష్, ఎస్‌కే ఫకీర్‌సాహెబ్‌లు పాల్గొన్నారు.

ఫిజియోథెరపీతో అవయవాల్లో మార్పు


ఫిజియోథెరఫీ చేస్తున్న ఫిజియోథెరఫిస్ట్

అద్దంకి: ఫిజియోథెరఫీ చికిత్సతో విభిన్న ప్రతిభావంతుల అవయవాల్లో చెప్పుకోదగిన మార్పు కలుగుతుందని ఫిజియోథెరపిస్ట్ ఇందిరా ప్రియదర్శిని అన్నారు. స్థానిక భవిత కేంద్రంలో ఆమె సోమవారం విభిన్న ప్రతిభావంతులకు ఫిజియోథెరఫీ చికిత్స చేశారు. ఈ సందర్భంగా ఫిజియోథెరఫిస్ట్ మాట్లాడుతూ క్రమం తప్పకుండా పిల్లల తల్లిదండ్రులు భవిత కేంద్రానికి ప్రతి సోమవారం తీసుకురావాలన్నారు. ఇక్కడ చేయించిన వ్యాయామాలు ఇంటి వద్ద చేయిస్తే మీ పిల్లల అవయవాలు కొంతవరకు సాధారణ స్థితికి చేరతాయని చెప్పారు. కార్యక్రమంలో ఐఈఆర్‌టీలు, విద్యార్థులు పాల్గొన్నారు.

నిత్యావసరాలు పంపిణీ


బియ్యం బస్తాలు అందజేస్తున్న వాకింగ్ క్లబ్ ప్రతినిధులు

చీరాల రూరల్: ఎస్ఆర్అండ్‌పీఎం ఉన్నత పాఠశాల క్రీడామైదాన వాకింగ్ క్లబ్ సభ్యులు మానసిక వికలాంగులకు ఆర్థిక సాయం అందజేసి ఔదార్యం చాటుకున్నారు. క్లబ్ సభ్యులు షేక్ దరియా సాహెబ్ రూ.5,000 ఆర్థిక సాయంతో చైతన్య మనోవికాస రిహాబిలిటేషన్ సెంటర్ నిర్వహకులు వెంకన్నకు 4 బస్తాల బియ్యం, ఆరు నూనె ప్యాకెట్లు సోమవారం క్రీడా మైదానంలో అందజేశారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు అమరా వీరాంజనేయులు, పోలుదాసు రామకృష్ణ, వాకర్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

ఏపీపీఎఫ్ అధ్యక్షుడిగా ఉదయ్‌కుమార్

బల్లికురవ: ఆంధ్రప్రదేశ్ పాస్టర్స్ ఫెడరేషన్ అధ్యక్షుడిగా దుడ్డు ఉదయ్‌కుమార్ (వైదన)ను సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉమ్మడి ప్రకాశం జిల్లా అధ్యక్షుడు దాసరి ఆశీర్వాదం చేతుల మీదుగా ఒంగోలులో ఏపీపీఎఫ్ మండల బాడీ నియామక ఉత్తర్వులు అందుకున్నారు. ఉపాధ్యక్షుడిగా కంభంపాటి శ్యామ్‌బాబు (గుంటుపల్లి), కార్యదర్శిగా వై చిన్నాబ్బాయ్ (కొండాయపాలెం) ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాధ్యులు పీ ఇస్రాయెల్, మున్నంగి ప్రసాద్‌బాబు, పచ్చా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.